అంతా రామమయం..!

'జై శ్రీరామ్.. జై శ్రీరామ్..' అన్న నినాదాలతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్మోగింది. అయోధ్యలో సోమవారం భక్తిప్రపత్తులతో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ జరిగింది. దీని ప్రత్యక్ష ప్రసారాన్ని భక్తులు వీక్షించేందుకు పలు ఆలయాల్లో నిర్వాహకులు ఎల్‌డీఈ తెరలను ఏర్పాటు చేశారు. ఇక భక్తులు కూడా తమ ఇళ్లపై కాషాయ జెండాలను కట్టారు. అయోధ్య అక్షింతలను శిరస్సులపై చల్లుకున్నారు. మరికొన్ని ఆలయాల్లో భక్తులకు అన్నదానం చేశారు. అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా జిల్లాలోని ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. సాయంత్రం మహిళలు ఇళ్ల ముంగిట దీపాలు వెలిగించి భక్తిని చాటుకున్నారు. - నమస్తే నెట్‌వర్క్

అశ్వారావుపేట: శోభయాత్ర

పాల్వంచ: భక్తులకు అన్నదానం

కొత్తగూడెం అర్బన్: భక్తుల పూజలు

దుమ్ముగూడెం: భక్తుల పూజలు

అశ్వారావుపేట : భక్తుల ర్యాలీ

కొత్తగూడెం అర్బన్ : భక్తులకు అన్నదానం

అశ్వారావుపేట టౌన్: వేడుకను చిత్రీకరిస్తున్న భక్తులు

అన్నపురెడ్డిపల్లి: భక్తుల పూజలు

జూలూరుపాడు: భక్తులకు అన్నదానం

కొత్తగూడెం అర్బన్ : అన్నదానం

మణుగూరు టౌన్: భక్తుల పూజలు


ఆళ్ళపల్లి: తెరపై వేడుకను తిలకిస్తున్న భక్తులు

చండ్రుగొండ: భక్తులకు అన్నదానం

దమ్మపేట రూరల్ : ప్రసాదం అందుకుంటున్న భక్తులు

చుంచుపల్లి : భక్తుల పూజలు

జూలూరుపాడు: వేడుకను తిలకిస్తున్న భక్తులు

టేకులపల్లి: భక్తులకు అన్నదానం

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే తెల్లం

వెంకటాపురం (ములుగు జిల్లా) జనవరి 22: ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ అన్నారు. ఆయన సోమవారం మండలంలో పర్యటించారు. వెంకటాపురంలోని అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. తనను గెలిపించిన ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్

ఇద్దరిపై పోక్సో కేసు నమోదు

అశ్వారావుపేట, జనవరి 22: ఇద్దరు విద్యార్థినులపై దాష్టికానికి యత్నించిన ఆటో డ్రైవర్, మరో వ్యక్తిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. శనివారం అశ్వారావుపేటకు వచ్చిన ఏపీలోని ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలానికి ఇద్దరు విద్యార్థినులను ఆటో డ్రైవర్, ఆయన స్నేహితుడు మాయ మాటలు చెప్పి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి లైంగిక దాడి యత్నించారు. గమనించిన వారు తప్పించుకుని స్థానికుల ద్వారా పోలీసులను ఆశ్రయించారు. ఈ విషయాన్ని 'నమస్తే తెలంగాణ' వెలుగులోకి తీసుకొచ్చింది. కథనాన్ని స్పందించిన పోలీసులు విద్యార్థినుల తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదు తీసుకుని గుర్తు తెలియని ఆటో డ్రైవర్‌తో పాటు ఆయన స్నేహితుడిపై కిడ్నాప్, పోక్సో కేసు నమోదు చేశారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్సై శివరామకృష్ణ సోమవారం తెలిపారు. ఇదిలా ఉండగా నిందితుల్లో ఒక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది.

గురుకులాల్లో ప్రవేశానికి ఆహ్వానం

పాల్వంచ, జనవరి 22 : పాల్వంచలోని కొత్తగూడెం మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జవహర్‌లాల్ తెలిపారు. 5వ, 6వ, 7వ, 8వ తరగతి, కళాశాలలో ప్రవేశానికి ఈ నెల 18 నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మైనార్టీలు(ముస్లింలు, క్రైస్తవులు, పార్సీలు, జైనులు, సిక్కులు, బౌద్దులు), మైనార్టీయేతర(ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీలు) కమ్యూనిటీల నుంచి అర్హులైన అభ్యర్థులు టిమ్రీస్ మొబైల్ యాప్ ద్వారా కొత్తగూడెం మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలల్లో దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు.

పాల్వంచ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

పాల్వంచ, జనవరి 22 : పాల్వంచ పట్టణ పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు సోమవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లోని అన్ని రూములు కలియ తిరిగి సర్కిల్ కార్యాలయాన్ని, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులు చూశారు. పట్టణ ఎస్సై బాణాల రాముకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట సీఐ నాగరాజు, ఎస్సైలు రాము, రాఘవ, ట్రాఫిక్ ఎస్సై చంద్రశేఖర్ ఉన్నారు.

అర్హులైన గిరిజనులకు పథకాలు అందాలి

భద్రాచలం, జనవరి 22: అర్హులైన గిరిజనులకు ప్రభుత్వ పథకాలు అందేలా యూనిట్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం ఐటీడీఏలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఆయన గిరిజనుల నుంచి అర్జీలను స్వీకరించారు. తన పరిధిలో ఉన్న వాటిని వెంటనే పరిష్కరిస్తూ, మిగతా వాటిని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో సమస్యల పరిష్కారం కోసం గిరిజనులు ఐటీడీఏకు వస్తుంటారని, అధికారులు వారి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, ఏపీవో పవర్ మునీర్ పాషా, మేనేజర్ ఆదినారాయణ, నాగభూషణం, కృష్ణార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం పరిశీలిస్తున్న పీవో ప్రతీక్ జైన్

కనకయ్యను సన్మానిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు

అంగన్‌వాడీలకు ప్రభుత్వ అండ

టేకులపల్లి, జనవరి 22: టేకులపల్లి అంగన్వాడీ ప్రాజెక్టు పరిధిలో 104 మినీ అంగన్‌వాడీ టీచర్లను మెయిన్ టీచర్లుగా ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసి వారికి అండగా ఉంటుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ రైతువేదికలో సీడీపీవో కేఎం తార అధ్యక్షతన జరిగిన ప్రాజెక్టు స్థాయి సమావేశంలో కోరం మాట్లాడారు. మినీ అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసిందన్నారు. ఆయనను అంగన్‌వాడీ టీచర్లు సన్మానించారు. సూపర్‌వైజర్లు అనురాధ, లక్ష్మి, యశోద, విజయ, సర్పంచులు అజ్మీర బుజ్జి, మాలోత్ సురేందర్, వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రామయ్యకు ముత్తంగి అలంకరణ

భద్రాచలం, జనవరి 22: భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో సోమవారం బెంగుళూరుకు చెందిన భక్తులు రూ.30 లక్షలతో తయారు చేయించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక తొడుగులను స్వామివారి మూలవరులకు ధరింపజేశారు. అనంతరం బేడా మండపంలో స్వామివారికి సంప్రదాయబద్ధంగా కల్యాణం జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

రామయ్యకు కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

యూఆర్ఎస్‌లో బడి బయటి విద్యార్థి

అశ్వారావుపేట టౌన్, జనవరి 22: స్థానిక జిల్లాపరిషత్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థి పాఠశాలకు రాకుండా పట్టణంలోని వాటర్ సర్వీసింగ్ సెంటర్లో పనిచేస్తున్నాడు. పాఠశాలకు వెళ్లమని చెప్పినా వినడం లేదు. ఆ విద్యార్థికి హెచ్ఎం పీ హరిత, సీఆర్‌పీ సిద్దాంతపు ప్రభాకరాచార్యులు నచ్చజెప్పి సోమవారం కొత్తగూడెం అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పించారు.

కాపర్ వైర్ చోరీ

కరకగూడెం, జనవరి 22: మండంలోని కల్వలనాగారం గ్రామంలో దుండగులు సోమవారం అర్ధరాత్రి పంట పొలంలో ట్రాన్స్‌ఫార్మర్ పగల కొట్టి కాపర్ వైర్‌ను దొంగిలించారు. బాధిత రైతు తెలిపిన వివరాలు... గ్రామానికి చెందిన భూక్యా రమేశ్ సోమవారం ఉదయం పొలం దగ్గరికి వెళ్లేసరికి ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ వైర్, పంపు మోటర్ కనిపించలేదు. ఈ సమాచారంతో విద్యుత్ శాఖ ఏఈ నరేందర్‌రెడ్డి పరిశీలించి, రూ.లక్ష విలువైన కాపర్ వైర్ చోరీ జరిగినట్లు చెప్పారు. ఏఈ ఫిర్యాదుతో కేసు నమోదైంది. ఎస్సై రాజారాం దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

భద్రాచలం, జనవరి 22: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎంవీఐ తోట తిరుపతి అన్నారు. సోమవారం మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో వాహనదారులు, డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. సీనియర్ అసిస్టెంట్ ఉషారాణి, టెక్నికల్ అసిస్టెంట్ యాకూబ్ పాషా, భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

తప్పిపోయిన విద్యార్థి ఆచూకీ లభ్యం

కొత్తగూడెం క్రైం, జనవరి 22 : అదృశ్యమైన విద్యార్థి ఆచూకీని కొనుగొన్న వన్‌టౌన్ పోలీసులు సోమవారం తల్లిదండ్రులకు ఆ విద్యార్థిని అప్పగించారు. వివరాలిలా ఉన్నాయి.. నాలుగురోజుల క్రితం ఇద్దరు వేర్వేరు పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆదృశ్యమైన విషయం విదితమే. ఇందులో అశ్వాపురం మండలం చింతిర్యాలకు చెందిన రిమాళి అగస్టీన్ కుమారుడు ఉషోదయ అక్షయ్‌కుమార్ కొత్తగూడెం పట్టణంలోని పాతకొత్తగూడెం తెలంగాణ హైస్కూల్ హాస్టల్‌లో ఉంటూ 10వ తరగతి చదువుతున్నాడు. అక్షయ్‌కుమార్ ఈ నెల 19వ తేదీన అదృశ్యమయ్యాడు. అక్షయ్ కోసం గాలింపులు చేపట్టిన వన్‌టౌన్ పోలీసులు సదరు బాలుడు ఖమ్మం బస్టాండులో ఉన్నట్లు తెలుసుకున్నారు. హెడ్ కానిస్టేబుల్ గని అక్కడికి చేరుకుని బాలుడిని సురక్షితంగా కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. సీఐ కరుణాకర్ నేతృత్వంలో అక్షయ్‌ని తల్లిదండ్రులకు అప్పగించారు. మరో విద్యార్థి ప్రవీణ్‌రెడ్డి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠ

ములకలపల్లి, జనవరి 22: మండలంలోని మామిళ్లగూడెంలో బొడ్రాయి ప్రతిష్ఠ సోమవారం జరిగింది. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే జారె ఆదినారాయణను ఆలయ కమిటీ నిర్వాహకులు స్వాగతం పలికి సత్కరించారు. తొలుత ఆయన బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని గ్రామదేవతలకు మొక్కుకున్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి, నాయకులు, సర్పంచ్, గ్రామస్తులు, కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

న్యాయశాఖ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

కొత్తగూడెం టౌన్, జనవరి 22 : జిల్లా కోర్టు భవన సముదాయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ సోమవారం న్యాయశాఖ ఉద్యోగుల డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల అధ్యక్షుడు రామిశెట్టి రమేశ్, ఖమ్మం జిల్లా న్యాయశాఖ అధ్యక్షుడు శ్రీనివాసరాజు, గౌరవ అధ్యక్షుడు నిమ్మల మల్లికార్జున్‌రావు, గౌరవ అధ్యక్షుడు వాసం రమేశ్, ఉపాధ్యక్షుడు దీకొండ రవికుమార్, రామకృష్ణ, లగడపాటి సురేశ్, మీనాకుమారి, ప్రమీల, కృష్ణ కుమారి, హెచ్.సత్యనారాయణ, మారేశ్వరరావు, స్వామినాథన్, సిద్దార్థ శంకర్ పాల్గొన్నారు.

త్వరలో టూరిజం హోటల్ ప్రారంభం : కూనంనేని

లక్ష్మీదేవిపల్లి, జనవరి 22 : కొత్తగూడెం కేంద్రంలో టూరిజం హోటల్ నిర్మించాలన్నది నా కలని, త్వరలో హోటల్‌ను ప్రారంభించి జిల్లా ప్రజలకు అంకితం చేస్తామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలోని ఇల్లెందు క్రాస్‌రోడ్‌లో అసంపూర్తిగా ఉన్న టూరిజం హోటల్‌ను సందర్శించి అధికారులతో మాట్లాడారు. 2014లో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అప్పటి టూరిజం మంత్రికి చిరంజీవికి లేఖలు రాసి మంజూరు చేయించానన్నారు.

మాజీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కొత్తగూడెం సింగరేణి, జనవరి 22 : సింగరేణి సంస్థకు సేవలందించిన మాజీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి రిటైర్డ్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట సోమవారం నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. అనంతరం సీఎండీకి వినతిపత్రాన్ని అందించారు.

కారు కింద పడి బాలుడి మృతి

టేకులపల్లి, జనవరి 22: కారు కింద పడి బాలుడి మృతిచెందిన ఘటన సోమవారం మండలంలో చోటు చేసుకున్నది. టేకులపల్లి ఎస్సై గన్‌రెడ్డి రమణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని కోయగూడెం గ్రామ పంచాయతీ బావోజితండా గ్రామానికి చెందిన అజ్మీర విక్రమ్, మాధవి దంపతుల కుమారుడు సిద్ధార్థ (3) వారి ఇంటి ముందు పిల్లలతో ఆడుకుంటున్నాడు. ఇంటి ఎదురుగా ఉన్న అజ్మీర సుమన్ తన కారులో వారి కుటుంబ సభ్యులను తీసుకొని కొత్తగూడెం వెళ్ళే క్రమంలో కారు ముందు ఆడుతున్న పిల్లలను గమనించి తప్పుకోవాలని సూచించాడు. ఈ క్రమంలో అక్కడే కారు ముందు సిద్ధార్థను గమనించని సుమన్ కారును ముందుకు పోనియడంతో టైర్ కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లాగా సిద్ధార్థను పరీక్షించిన వైద్యులు మృతి చెందాడని తెలిపారు. బాలుడి తల్లి మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమణారెడ్డి తెలిపారు.

ఈ బయ్యారం ఎస్సైగా వెంకటప్పయ్య

పినపాక, జనవరి 22: ఏడూళ్లబయ్యారం ఎస్సైగా టీ వెంకటప్పయ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన నాగూల్‌మీరాఖాన్‌ను ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేశారు. ఎస్పీ కార్యాలయంలో పని చేస్తున్న వెంకటప్పయ్యను ఈబయ్యారం ఎస్సైగా బదిలీ చేశారు.

చర్ల సీహెచ్‌సీ డాక్టర్‌గా సాయివర్ధన్

చర్ల, జనవరి 22: మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్‌గా బూరుగడ్డ సాయి వర్ధన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. చర్లకు చెందిన గ్రామీణ వైద్యుడు సత్యం కుమారుడు డాక్టర్ సాయివర్ధన్ డాక్టర్‌గా తొలి నియామకం చర్ల కావడంతో పలువురు అభినందించారు.

సారా విక్రయదారుల అరెస్టు

పర్ణశాల, జనవరి 22: దుమ్ముగూడెం మండలంలోని చిన్నబండ్రేవు వద్ద బైక్‌పై సారా తరలిస్తున్న విక్రయదారులను సోమవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై కేశవరావు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా బైక్‌పై ఇద్దరు వ్యక్తుల 32 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని భూక్యా వీరు, భూక్యా శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

రెస్టారెంట్లపై అధికారుల దాడులు

పాల్వంచ, జనవరి 22 : పట్టణంలోని గోంగూర, బృందావనం, స్పైసీ రెస్టారెంట్లలో సోమవారం మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా గోంగూర రెస్టారెంట్‌లో దుర్వాసన వస్తున్న మాంసం ఉండడంతో యజమానికి రూ.5 వేలు జరిమానా విధించారు.

సింగరేణి సీఎండీని కలిసిన ఏసీబీ అధికారులు

కొత్తగూడెం సింగరేణి, జనవరి 22 : సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాంను సోమవారం హెడ్డాఫీస్‌లో ఏసీబీ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. సీఎండీ మాట్లాడుతూ సంస్థలో పనిచేసే ఉద్యోగులు దళారులను ఆశ్రయించొద్దని, మెడికల్ బోర్డు నిర్వాహణ పూర్తి పారదర్శకంగా ఉంటుందన్నారు. ఏసీబీ ఉన్నతాధికారులు మాట్లాడుతూ అనుమానాస్పద ఉద్యోగుల కదలికలపై నిఘా ఉంచుతున్నామన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All

INDUSIND BANK LTD.
LIGHT COMMERCIAL VEHICLE FOR SALE
1).BAJAJ RE CNG 4S FI BS VI, MODEL:2022,TS04UE2107
2).APE AUTO DX BS VI, MODEL : 2022, TS04UE0117
3).TATA INTRA V20 BS IV MODEL : 2020, TSO4UD1588.
Cell:9959401146
Polas Junice Point Lane, ZP center Beside's SIDHARTH HOSPITAL, KHAMMAM

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616